షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ ఆదివారం 24 నవంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-



## అలాంటి పరిస్థితి తెలంగాణకు రావొద్దు

- మంత్రి రాజనర్సింహ..
- తొలుత గాంధీ, ఉస్మానియా, నీలోఫర్, ఎంజీఎం వంటి పెద్దపెద్ద ఆస్పత్రుల్లో తనిఖీలు చేసి నివేదికలు తనకు అందించాలి
- ప్రభుత్వ దవాఖానాలు, ప్రైవేటు ఆస్పత్రుల్లో ఫైర్ సేఫ్టీపై వెంటనే తనిఖీలు నిర్వహించి నివేదిక తయారు చేయాలి

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులు ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశించారు. ప్రభుత్వ దవాఖానాలు, ప్రైవేటు ఆస్పత్రుల్లో ఫైర్ సేఫ్టీపై వెంటనే తనిఖీలు నిర్వహించి నివేదిక తయారు - మిగతా3లో

## యువతకు ఉపాధి కల్పించడమే

# తన ఉద్దేశం



రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు

భూసేకరణ పరిహారం పెంపును కూడా పరిశీలిస్తామని హామీ

కాలుష్య రహిత పరిశ్రమలనే ఏర్పాటు చేస్తామని హామీ

కొడంగల్‌లో ఏర్పాటు చేయబోయేది ఫార్మా సిటీ కాదు... ఇండస్ట్రియల్ కారిడార్ అన్న సీఎం

నా సొంత నియోజకవర్గ ప్రజల్ని నేనెందుకు ఇబ్బంది పెడతాను?

హైదరాబాద్


నా సొంత నియోజకవర్గ ప్రజలను నేనెందుకు ఇబ్బంది పెడతాను అంటూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అలాగే కొడంగల్‌లో ఏర్పాటు చేయబోయేది ఫార్మా సిటీ కాదని, ఇండస్ట్రియల్ కారిడార్ అని వెల్లడించారు. లగచర్ల ఘటనపై నేడు వామపక్ష పార్టీల ప్రతినిధుల బృందం సీఎంకు వినతి పత్రం అందించింది. ఈ సందర్భంగా వారితో సీఎం మాట్లాడుతూ... కొడంగల్ నియోజకవర్గంలో యువతీయువకులకు ఉపాధి కల్పించడమే తన ఉద్దేశమన్నారు. అక్కడ కాలుష్య రహిత పరిశ్రమలనే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. భూసేకరణ పరిహారం పెంపును కూడా పరిశీలిస్తామని వెల్లడించారు. భూసేకరణ నేపథ్యంలో గురువారం నాడు వామపక్ష పార్టీల నేతలు వికారాబాద్ జిల్లా లగచర్ల, రోటీతండాలలో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. అక్కడి సమస్యలను వారు సీఎం దృష్టికి తీసుకు వెళ్లారు.

**రైతు సదస్సును మూడ్రోజులు నిర్వహించండి**

ప్రజా ప్రభుత్వ విజయోత్సవాల్లో భాగంగా మహబూబ్ నగర్‌లో నవంబర్ 30న జరగనున్న రైతు సదస్సులో అధిక సంఖ్యలో రైతులు పాల్గొనేలా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. - మిగతా3లో

# గిఫ్ట్‌డీడ్ వైపు మొగ్గు

- గిఫ్ట్ డీడ్‌గా పట్టాలను కుటుంబ సభ్యులకు రాసిచ్చేస్తున్నారు
- రాష్ట్రంలో కొన్నేళ్లుగా పెరిగిన గిఫ్ట్ డీడ్లు
- బీమా, పూచీకత్తు ఇతర ప్రయోజనాలుండటంతో గిఫ్ట్ డీడ్‌లవైపు ఆసక్తి చూపిస్తున్న ప్రజలు
- సర్కారు అమలు చేసేటువంటి రైతు బీమా గిఫ్ట్‌లకు ఒక కారణమైతే సులువుగా హక్కుల బదిలీ ప్రక్రియ ఉండటం కూడా భూ యజమానులు మొగ్గు చూపించేందుకు మరో కారణం



హైదరాబాద్

భూ యజమానులు వారి కుటుంబ సభ్యులకు భూమి యాజమాన్య హక్కులను బదిలీచేస్తున్న తీరు క్రమంగా పెరుగుతోంది. ఇంట్లోని ప్రతి ఫ్యామిలీ మెంబర్‌పై కొంత సాగు భూమి ఉండాలన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. సర్కారు అమలు చేసేటువంటి రైతు బీమా గిఫ్ట్‌లకు ఒక కారణమైతే సులువుగా హక్కుల బదిలీ ప్రక్రియ ఉండటం కూడా భూ యజమానులు మొగ్గు చూపించేందుకు మరో కారణంగా కనిపిస్తోంది. దీంతో పాటు బ్యాంకు పూచీకత్తు(గ్యారంటీ) తదితరాలకు భూమి కీలక ఆధారంగా మారుతుండటం వల్ల కుటుంబ సభ్యులపై కొంత విస్తీర్ణమైనా ఉండాలని భావిస్తున్నారు. దీంతో గిఫ్ట్ డీడ్‌ల సంఖ్య పెరుగుతున్నట్లుగా అంచనా వేస్తున్నారు. 2020కి ముందు సంవత్సరానికి 70 వేల నుంచి 80 వేలలోపు దస్తావేజులు రిజిస్ట్రేషన్ అయ్యేవి. ఆ తరువాత వీటి సంఖ్య ఏటా లక్ష దాటుతోంది. అభ్యంతరాలు తక్కువనే - మిగతా3లో



## ఓయూ సంచలన నిర్ణయం

- హిందీ మహా విద్యాలయ అనుమతులు రద్దు
- స్వయంప్రతిపత్తిని రద్దు చేయాలని యూజీసీకి సిఫార్సు
- ప్రస్తుతం చదువుతున్న విద్యార్థుల కోర్సు పూర్తి చేసేందుకు అవకాశం
- మార్కుల జాబితాలో అక్రమాలు జరిగినట్లు తేలడంతో నిర్ణయం



## మహారాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు

- మహారాష్ట్ర ఎన్నికల్లో మహాయుతి కూటమి విజయంపై ప్రధాని మోదీ స్పందన
- నేడు మహారాష్ట్ర, ఝార?ండ్ అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు
- మహారాష్ట్రలో బీజేపీ కూటమిదే విజయం
- హర్షం వ్యక్తం చేసిన ప్రధాని మోదీ



## సింగరేణి రిటైర్డ్ కార్మికులకు దీపావళి బోనస్

### త్వరలో ఖాతాల్లోకి : సీఎండీ

హైదరాబాద్

సింగరేణి రిటైర్డ్ కార్మికులకు సంబంధించిన దీపావళి బోనస్ రూ.18.27కోట్లు ఈ నెల 27న ఖాతాల్లో జమ చేస్తామని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరామ్ వెల్లడించారు. 2023-24 ఆర్థిక సంవత్సరం, ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి అక్టోబర్ 24 మధ్య పని చేసి రిటైర్డ్ అయిన కార్మికులకు సంబంధించి పర్ఫార్మెన్స్ లింక్డ్ రివార్డు స్కీమ్ (దీపావళి బోనస్) సొమ్మును విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 27న ఆయా కార్మికుల ఖాతాల్లో దీపావళి బోనస్ జమవుతుందని సీఎండీ ఒక - మిగతా3లో

## తెలంగాణలో ప్రజా తిరుగుబాటు

# రాబోతోంది

మహారాష్ట్రలో బీజేపీ చరిత్ర సృష్టించింది


ఎన్డీఏ కూటమికే ప్రజలు పట్టం కట్టారు

మహారాష్ట్రలో మోదీ అభివృద్ధి మంత్రం పనిచేసింది

మహారాష్ట్రలో కాంగ్రెస్ ఓటమికి కారణం.. తెలంగాణ, కర్ణాటకలో పాలనే

తెలంగాణ కాంగ్రెస్‌పై బండి సంజయ్ సంచలన ఆరోపణలు

మహారాష్ట్రలో ఎన్ని అబద్ధాలు ప్రచారం చేసినా కాంగ్రెస్ కూటమిని నమ్మలేదు.



కరీంనగర్

తెలంగాణ నుంచి మహారాష్ట్ర ఎన్నికల కోసం కాంగ్రెస్ డబ్బులు పంపిందని కేంద్ర మంత్రి, బీజేపీ కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ సంచలన ఆరోపణలు చేశారు. మహారాష్ట్రలో కాంగ్రెస్ ఓటమికి కారణం.. తెలంగాణ, కర్ణాటకలో పాలనేనని విమర్శించారు. మహారాష్ట్రలో బీజేపీ చరిత్ర సృష్టించిందని బండి సంజయ్ అన్నారు. ఎన్డీఏ కూటమికే ప్రజలు పట్టం కట్టారని చెప్పారు. మహారాష్ట్రలో మోదీ అభివృద్ధి మంత్రం పనిచేసిందని తెలిపారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని మహా సత్య దేవాలయం ఆవరణలో ఇవాళ(శనివారం) కేంద్రమంత్రి - మిగతా3లో



## వాయనాడ్‌లో రాహుల్‌గాంధీ రికార్డు బ్రేక్

- భారీ మెజారిటీతో ప్రియాంకాగాంధీ గెలుపు
- రాహుల్‌గాంధీ సాధించిన 3.64 లక్షల ఓట్ల మెజారిటీయే
- నా గెలుపు మీ విజయమే: ప్రియాంకాగాంధీ
- వయనాడ్ లో 4 లక్షలకు పైగా మెజార్టీతో గెలుపొందిన ప్రియాంక
- వయనాడ్ ప్రజలకు ధన్యవాదాలు తెలిపిన ప్రియాంక
- పార్లమెంట్ లో వయనాడ్ గొంతుకనవుతానని వ్యాఖ్య

వెలుగు
ఆదివారం 24
నవంబర్ 2024

## డిసెంబర్ 15 న
# చౌటుప్పల్ లో సిపిఎం జిల్లా మహాసభ

**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి నవంబరు 23:** డిసెంబరు 15 న చౌటుప్పల్ లో తలపెట్టిన సిపిఎం 3 వ జిల్లా బహిరంగ మహా సభకు పార్టీ శ్రేణులు అభిమానులు పేదలు కార్మికులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్ పిలుపునిచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణం కాటమయ్య బస్తీ లో శనివారం ఇంటింటికి సిపిఎం కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల సమస్యలను అధ్యయనం చేయడంతో పాటు మహాసభ జయప్రదం కోసం విరాళాలను సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటి కార్యక్రమంలో భాగంగా ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను సిపిఎం బృందం దృష్టికి తీసుకురావడం జరిగిందని తెలిపారు. సిసి రోడ్లు మురుగు కాలువ నిర్మాణం వీధి లైట్లు సమస్య వల్ల ఇబ్బందులు పడుతున్నారని ప్రజా సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో పోరాటాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో నాయకులు మొరిగాడి రమేష్ మొరిగాడి అశోక్ ఎండి ఖలీల్ మొరిగాడి అంజయ్య మోరిగాడి రాజు ఐలి అంజమ్మ రాజు బోయిన భాగ్య ఘనగాని భాగ్యమ్మ సీసా కౌసల్య లక్కాకుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## మరిపెడ ప్రభుత్వ
# డిగ్రీ కాలేజీలో గ్రూప్ 2 ఎగ్జామ్ పై అవేర్ నెస్

**షణ్ముఖ వెలుగు మరిపెడ మండలం నవంబరు 23:** మరిపెడ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో కెరీర్ గైడెన్స్ సెల్ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గ్రూప్ 2 ఎగ్జామ్ పై అవేర్ నెస్ ప్రోగ్రాం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో పోటి పరీక్షలకు ప్రిపేర్ అయ్యే అభ్యర్థులను ఉద్దేశించి ప్రిన్సిపాల్ టి. జవన్ కుమార్ మాట్లాడుతూ పోటి పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులు కళాశాలల్లో ఉన్న విద్యార్థులు ఒక గోల్ సెట్ చేసుకోవాలని, దాని కోసం నిరంతరం కష్టపడాలని అలాగే కళాశాలలో ఉన్న టీచింగ్ సిబ్బంది ద్వారా గ్రూప్స్ ఎగ్జామ్స్ పై పట్టు సాధించాలని తెలియజేశారు. కెరీర్ గైడెన్స్ సెల్ ఇంచార్జి వెంకటరమణ మాట్లాడుతూ పోటీ పరీక్షలకు ఎలా ప్రిపేర్ అవ్వాలి గ్రూప్స్ పై టార్గెట్ ఉండాలని రాబోయే రోజుల్లో మరిన్ని అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి విద్యార్థులు మంచి ఉద్యోగాల్లో స్థిరపడేటట్లుగా చేస్తామని అ అన్నారు. ఎన్ఎస్ఎస్ ఇన్చార్జి డాక్టర్ జీ . వెంకయ్య మాట్లాడుతూ మరిపెడ పరిసర ప్రాంతంలో గ్రూప్స్ కు ప్రిపేర్ అయ్యే అభ్యర్థులకు సిలబస్ పై ఎలా పట్టు సాధించాలని, పేపర్ 2 పేపర్ 4 సిలబస్ పై అవగాహన కల్పించారు . అకాడమిక్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఎం సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ జనరల్ సైన్స్ సైన్స్ అండ్ టెక్నాలజీని అవగాహన చేసుకోవడానికి వాటిపై కొన్ని టెక్నిక్స్ లు తెలిపారు . మిగతా సిబ్బంది డాక్టర్




షేట్ రామ్ ఎకానమీ పై , డాక్టర్ వరలక్ష్మి జనరల్ ఇంగ్లీష్ పై, డాక్టర్ నరసింహారావు అనలిటికల్ రీజనింగ్, అర్థమేటిక్ పై సురేందర్ రెడ్డి బయాలజీ పై లక్ష్మీ భారత రాజ్యాంగం పై విద్యార్థులకు అవగాహన కల్పించారు పరిసర ప్రాంతాల నుంచి నిరుద్యోగ అభ్యర్థులు కూడా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ కే యాకూబ్ రమాదేవి కొమరయ్య ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాబోయే ముఖ్యమంత్రి
## తీన్మార్ మల్లన్న నే రాబోయేది బీసీ రాజ్యమే...!

ఓట్లు మావే సీట్లు మావే.....!

ఈ డబ్ల్యూఎస్ రద్దు చెయ్యాలి.....!



**షణ్ముఖ వెలుగు మరిపెడ ప్రతినిధి నవంబరు 23:** 24 న హాలియాలో జరగబోయే హలో బీసీ చలో హాలియా సభ కు బీసీ బిడ్డలు అంతా ఏకమై రావాలని రాష్ట్రంలో బీసీ రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర సభ్యులు ముక్కంటి సాయి చరణ్ పటేల్ అన్నారు మొల్ల రామాయణం రాసిన హాలియా లో మొల్ల విగ్రహం తొలగింపుకు నిరసనగా బీసీ వర్గాలను అణిచివేతకు గురి చేస్తున్న అగ్రవర్ణ రాజకీయ నాయకుల అరాచకాలను అరికట్టడం కోసం ప్రతి బీసీ బిడ్డ కదిలి రావాలని రాబోయేది బీసీ రాజ్యమని మనం విడి విడిగా ఉండడం వలన మనకు రావాల్సిన అవకాశాలు రావడం లేదని మనలో మనకే గొడవలు పెట్టి అగ్రవర్ణ నాయకులు పదవులు పొందుతూ లాభం పడుతున్నారని బీసీలకు జరుగుతున్న అన్యాయం ఏమిటో బీసీ ప్రజలకు వివరించాలని ఈ డబ్ల్యూఎస్ ద్వారా 6 శాతం లేని ఓసీ లకు 10 శాతం రిజర్వేషన్ ఇచ్చినప్పుడు 55 శాతానికి పైగా ఉన్న బీసీలకు కల్పించాల్సిన రిజర్వేషన్ శాతం ఎంత...? ఈ డబ్ల్యూఎస్ రద్దు చేయాలి బీసీ బిడ్డలకు రావాల్సిన ఉద్యోగాలు ఈ డబ్ల్యూఎస్ పేరుతో లాక్కుంటున్నారు ఓట్లు మావి సీట్లు మీవి అనుకుంటున్న అగ్రవర్ణ రాజకీయ నాయకులారా రాబోయే ఎలక్షన్ లలో ఓట్లు మావే సీట్లు మావే కాబోతున్నాయి బీసీ బిడ్డలకు అండగా ఉంటూ బీసీలను ఏకం చేస్తూ చైతన్య పరుస్తున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సీఎం కావడం తథ్యం అని అన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి




సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు అల్వాల వీరయ్య

**షణ్ముఖ వెలుగు మరిపెడ ప్రతినిధి నవంబరు 23:** జనవరి లో జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని పార్టీ నాయకులకు వీరయ్య దిశానిర్దేశం చేసారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటై దాదాపు సంవత్సరం అవుతున్నా ఆరు గ్యారెంటీ లను అమలు చేయలేదని విమర్శించారు, ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఎన్నికల సమయంలో 420 ఉన్నాయని వారు గుర్తు చేసారు ఇప్పటికైనా అమలు చేయకపోతే సిపీఎం పార్టీ పక్షాన ప్రగతి శీల ఉద్యమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్ మండల కమిటీ సభ్యులు బాణాల రాజన్న బోడపట్ల రాజశేఖర్, దొందు మమత, కందాల రమేష్ కొండా ఉప్పలయ్య పాల్గొన్నారు.

## తక్షణమే వికలాంగుల కు
# ఆరు వేలు పింఛన్లు ఇవ్వాలి

**షణ్ముఖ వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబరు 23:** వనపర్తి జిల్లా మదనా పురం మండలం అజ్జకొల్లు గ్రామంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్టిఆర్ డి ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గ్రామ అధ్యక్షులు పరిసరాములు కార్యదర్శి మన్యం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు పింఛన్లు ఇచ్చిన హామీ నాలుగు వేలు నుండి ఆరు వేలు ఇస్తామని చెప్పి ఇంతవరకు ఇవ్వలేదని తక్షణమే ఆరు వేలు రూపాయలు పింఛను ఇవ్వాలని గ్రామ పంచాయితీ కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. ఈ



కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు చెన్నయ్య గ్రామ కమిటి సభ్యులు సంతన్న కొండన్న బాల చంద్రయ్య శివమ్మ ఆంజనేయులు సుదర్శన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్తు సమస్యలపై ఎస్ఈ కి వినతిపత్రం
## అందజేసిన మాజీ సర్పంచ్ బాలెంల త్రివేణి దుర్గయ్య




**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి నవంబరు 23:** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని డిఇ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన తెలంగాణ విద్యుత్తు వినియోగదారుల ఫోరమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం లో అడ్డ గూడూరు మాజీ సర్పంచ్ బాలెంల త్రివేణి దుర్గయ్య యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్ఈ సుధీర్ కుమార్ కు పట్టణ విద్యుత్తు సమస్య ల పైన వినతి పత్రం అందజేశారు. పట్టణంలో 1983లో విద్యుత్తు ఉప కేంద్రం ఏర్పాటు చేశారని అప్పటి నుండి పాత కరెంటు స్థంబాలు పాత వైరు, విరిగిన స్తంభాలను కాలనీలో అడ్డంగా ఉన్న స్తంభాలను తొలగించి నూతనంగా 100 కేవిఏ ట్రాన్సఫర్మర్ లు నాలుగు మంజూరు చేసి నూతనంగా విద్యుత్తు స్తంభాలను ఏర్పాటు చేసి అడ్డ గూడూరు మండల కేంద్రం లో నిత్యం విద్యుత్తు అంతరాయం కలగకుండా చేసి అదే విధంగా మంగమ్మ గూడెం లో రెండు 25 కేవిఏ ట్రాన్స్ఫర్ లు ఏర్పాటు చేసి అక్కడ ఎలాంటి సమస్య లు లేకుండా చేయాలని ఆన్ ఆఫ్ ఏబి స్విచ్ లు ఏర్పాటు చేయాలని ఎస్ ఈ సుదీర్ కుమార్ కు మాజీ సర్పంచ్ బాలెంల త్రివేణి దుర్గయ్య వివరించారు వెంటనే అక్కడ ఉన్న మోత్కూరు ఏడిఈ బాలు నాయక్ అడ్డ గూడూరు ఏఈ ఉమా లను మండల కేంద్రానికి వెళ్లి మాజీ సర్పంచ్ తో కలిసి ఫీల్డ్ ఇన్స్ పెక్షన్ చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. విద్యుత్తు సమస్య లు పరిష్కరిస్తామని తెలపడంతో మాజీ సర్పంచ్ బాలెంల త్రివేణి దుర్గయ్య ఎస్ఈ సుధీర్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు

## ఎమ్మార్పీఎస్ గ్రామ
## శాఖ అధ్యక్షుడిగా నీర్మాల సందీప్



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి నవంబరు 23:** ఎమ్మార్పీఎస్ వెల్దేవి గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా నిర్మల సందీప్ నియమితులయ్యారు. అడ్డ గూడూరు మండల పరిధిలోని వెల్దేవి గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీని ఏర్పాటు చేశారు. రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న ఆదేశానుసారం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాలెంల పరశురాములు అడ్డ గూడూరు మండల ఇంచార్జి ఇటికాల అంజయ్య సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వెల్దేవి ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా నీర్మాల సందీప్ ను ఎన్నుకున్నారు . ఈ సందర్భంగా సందీప్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన పెద్దలకు నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ ఎల్లప్పుడు రుణపడి ఉంటానని అన్నారు.నా మాదిగ జాతికి గ్రామంలో ఏ ఇబ్బంది వచ్చినా నా సాయ శక్తుల ముందుండి పోరాడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాలెంల పరుశరాములు,మండల ఇంచార్జి ఇటికాల అంజయ్య బోడ సత్తయ్య ,బోడ పెద్ద వెంకన్న,బోడ చిన్న వెంకన్న, ఉడుగు మారయ్య,నిర్మల మారయ్య నిర్మల వెంకటేష్ మిట్టగడుపుల యాదగిరి ఉడుగు పరుశురాములు తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల లో సత్యసాయి
## సేవా ట్రస్టు పూజా మందిర నిర్మాణం



**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి నవంబరు 23:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని శ్రీ భగవాన్ సత్య సాయి సేవా ట్రస్టు స్థానిక కల్లూరు రోడ్డులోని రైల్వే పక్కన శ్రీ భగవాన్ సత్యసాయి సేవా ట్రస్ట్ సమితి ఆధ్వర్యంలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 99 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నర్సింగ్ రావు కృష్ణారావు లు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు సత్య సాయి మందిర భూ దాత వేముల మాణిక్యం శ్రీమతి లక్ష్మీ బాయి లను ఘనంగా సత్కరించి పూజా మందిర హల్ దాత చింత రూపాలత అశోక్ లను అభినందించారు. మందిర హాల్ ను ముఖ్య అతిథి జువ్వాడి నరసింహారావు ప్రారంభించి అన్నదానం నిర్వహించారు ఇట్టి మహా అన్నదానంలో సుమారు 3000 మంది భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ భగవాన్ సత్య సాయి సేవా ట్రస్టు ఫౌండర్ చైర్మన్ వేముల మాణిక్యం జీవిత ట్రస్టీస్ శ్రీ గుండేటి ఆనంద్, ఉప్పులకు సత్యనారాయణ, న్యాయ వాదులు గోనె సదానందం నేత కడకుంట్ల సదాశివరాజ్ లు, చింతా రూపలతో అశోక్ పాల్గొన్నారు. శ్రీ సత్య సాయి సేవ సమితి కన్వీనర్ చిద్రాల అశోక్, సత్యసాయి సమితి సభ్యులు భక్త బృందం పాల్గొన్నారు.

## ఏఆర్ కానిస్టేబుల్ గా
## ఎంపికైన ఆలేరు వాసి రచ్చ రాజేష్

**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి నవంబర్ 23:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన రచ్చ రాజేష్ ఇటీవల ఏఆర్ కానిస్టేబుల్ గా ఎంపికై కరీంనగర్ జిల్లాలోని సిటిసి శిక్షణ కేంద్రంలో 9 నెలల పోలీసు శిక్షణ పూర్తి చేసుకుని ఐజి కమలహాసన్ రెడ్డి చేతుల మీదుగా శనివారం రాచకొండ కమిషనరేట్ లోని అంబర్ పేటలో ఏఆర్ కానిస్టేబుల్ గా బాధ్యతలు స్వీకరించారు. రాజేష్ తండ్రి డీలర్ గా కొనసాగుతున్న క్రమంలో కరోనా మహమ్మారి సోకడంతో పది రోజులు హైదరాబాదు లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయినా రాజేష్ ధైర్యం కోల్పోకుండా ఆత్మస్థైర్యంతో డిగ్రీ చదువుకుని ఏఆర్ కానిస్టేబుల్ గా బాధ్యతలు స్వీకరించడం పట్ల కుటుంబ సభ్యులు ఆలేరు పట్టణ ప్రజలు పలువురు హర్షం వ్యక్తం చేశారు. కుమారుడిని పోలీసు యూనిఫాం లో చూసిన తల్లి భాగ్యలక్ష్మి అంతులేని సంతోషాన్ని పొందింది.



## నర్సమ్మ కుటుంబాన్ని పరామర్శించిన పద్మశాలి చేయూత



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి నవంబరు 23:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణం క్రాంతి నగర్ కు చెందిన అంబటి నర్సమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణం పొందడంతో ఆ కుటుంబాన్ని శనివారం పద్మశాలి చేయూత సభ్యులు పరామర్శించి యాభై కిలోల బియ్యాన్ని అందించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి చేయూత సభ్యులు చిక్క శ్రావణ్ కుమార్ గ్రామీణ వైద్యుల సంఘం రాష్ట్ర ఈసీ మెంబర్ డాక్టర్ చింతకింది మురహరి డాక్టర్ సిహెచ్ వెంకటయ్య వంగరి శివ కుమార్ డాక్టర్ చింతకింది వెంకటేష్ గజ్జెల రమేష్ బేతి బాలరాజు ఎన్నం సోమరాజు ఎలగందుల దయాకర్ చింతకింది బాలరాజు తదితరులున్నారు.

## ఉత్తమ రివార్డు అందుకున్న మరిపెడ ఎస్సై సతీష్



**షణ్ముఖ వెలుగు మరిపెడ ప్రతినిధి నవంబరు 23:** మరిపెడ మండల ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఎస్సై సతీష్ ప్రజా సమస్యల పై నిత్యం స్పందిస్తూ ప్రజలతో మమేకమై ఉంటున్న తీరుని చూసి తక్కువ కాలంలోనే ఆయన సేవలను గుర్తించి తెలంగాణ డిజిపి చేతుల మీదుగా ఉత్తమ రివార్డు అందుకున్నారు.

## కొత్త ఓటర్ నమోదు, సవరణలకు ప్రత్యేక క్యాంపు

మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు



**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ ప్రతినిధి నవంబరు 23:** ఇల్లంత కుంట మండలంలో 18 సంవత్సరాల నిండిన యువతీ యువకులు కొత్త ఓటర్లు గా నమోదు చేసుకొనుటకు ఓటరు జాబితాలో ఏవైనా చేర్పులు మార్పులు పేర్ల తొలగింపులు సవరణలకు రెండు రోజుల ఏర్పాటు చేశారన్నారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు రామారావు మాట్లాడుతూ జనవరి 2025 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు కొత్త ఓటర్లు గా నమోదు చేయుటకు తొలగింపులు సవరణలకు ఎన్నికల సంఘం సిఫార్సు చేసిన ఫారం 6, 7 ,8 ఫారాలు క్లెయిమ్ లు దరఖాస్తు చేయుటకు ఈ రోజు చివరి రోజు కావున ఇల్లంతకుంట మండలంలోని 18 గ్రామాల పోలింగ్ కేంద్రాలలో స్పెషల్ క్యాంపెయిన్ డేస్ నిర్వహిస్తున్నారని తెలిపారు. సంబంధిత బిఎల్ఓ లు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు అందుబాటులో ఉంటారని ఈ అవకాశాన్ని ఇల్లంతకుంట మండలంలో ఉన్న యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోడిశాల పరమేష్, మల్లేష్ ఎండి లాల్ శ్రీ పాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## గుర్తు తెలియని వాహనం ఢీ కొని వ్యక్తికి తీవ్ర గాయాలు




**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ ప్రతినిధి నవంబరు 23** :జమ్మికుంట మండలం బేతికల్ గ్రామానికి చెందిన వరికొప్పుల లచ్చయ్య (60) అవసర నిమిత్తం జమ్మికుంట పట్టణానికి వచ్చి తిరిగి వెళ్తున్న క్రమంలో పెద్దంపల్లి క్రాస్ రోడ్ లో గుర్తు తెలియని వాహనం ఢీ కొని వరికొప్పుల లచ్చయ్య తలకు గాయం కాగా కుడికాలు విరిగింది అది గమనించిన వాహనదారులు 108 అంబులెన్స్ కు ఫోన్ చేయగా అంబులెన్స్ లో జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రి లో ప్రథమ చికిత్స చేసిన డాక్టర్ జె శ్రీనివాస్ మెరుగైన వైద్యం కొరకు హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు

## నివేదిత పాఠశాల లో ఘనంగా ఎల్ కే జి విద్యార్థుల ఫ్లవర్స్ డే

- పువ్వుల మయమైన నివేదిత పాఠశాల
- వివిధ రకాల పువ్వుల గెటప్ లో పాల్గొన్న విద్యార్థులు



**షణ్ముఖ వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబరు 23:** వనపర్తి జిల్లా కొత్తకోట మండల కేంద్రంలోని నివేదిత పాఠశాలలో ఎల్ కె జి విద్యార్థులకు పాఠ్యాంశాలలో భాగంగా నిర్వహించిన ఫ్లవర్స్ డే ఎంతగానో ఆకట్టుకుంది. ఎల్ కె జి విద్యార్థులు వివిధ రకాల పువ్వుల వేషధారణలో పాల్గొని చేసిన నృత్యాలు ఎంతగానో అలరించాయి. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పకృతి లో సహజ సిద్ధంగా లభించే పువ్వుల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ చంద్రయ్య,వైస్ ప్రిన్సిపాల్ వీణ కో ఆర్డినేటర్ స్వప్న ఉపాధ్యాయులు వెంకటేశ్వరమ్మ ప్రీతి నందిని భవాని మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## పూటకు ఒక్క మాట మాట్లాడే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

# దళితులను మోసం చేసిందే బిఆర్ఎస్ పార్టీ





దళిత బంధు ఆగిపోవడానికి కారణం కౌశిక్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ

గ్రామాలకు వెళితే ఆదరిస్తున్నారు తప్పా అడ్డుకోవడం లేదు

**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ ప్రతినిధి నవంబరు 23 :** దళిత బంధు విషయంలో పూటకో మాట మాట్లాడే కౌశిక్ రెడ్డి ముందు తాను సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేస్తున్న అధికారులు జరి చేసిన ఉత్తర్వుల కాపీని మరో సారి చదవమని హితవు పలికారు. హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ వీణ వంక మండలం బొంతుపల్లి గ్రామంలో వోడితల ప్రణవ్ మీడియాతో మాట్లాడుతూ చదువు రాని వ్యక్తి చేసే పనులు అన్ని ఇలాగే ఉంటాయని ఎమ్మెల్యే చెప్తున్నట్లు గా ఆ కాపీ లో దళిత బంధు ఇవ్వమని ఆపమని ఎక్కడా లేదని అందుకు సంబంధించిన డబ్బులకు వడ్డీ పడే విషయంలో సైబర్ క్రైమ్ నేరగాళ్లు దోచుకునే అవకాశం ఉన్నందున అలాంటి సైబర్ క్రైమ్ బారిన పడకుండా ఉండేందుకు ప్రభుత్వం అకౌంట్ లను పరిశీలించి స్టేటస్ కో మెయింటెన్ చేయమని మాత్రమే చెప్పారని తెలిపారు. రాజకీయ పబ్బం గడుపు కోవడానికి జూన్ లో వచ్చిన లెటర్ ను ఇప్పుడు వైరల్ చేస్తూ దళితులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ నాయకులను కాదు ముందు కౌశిక్ రెడ్డిని హుజురాబాద్ నుంచి బహిష్కరించాలని, అసలు హుజురాబాద్ లో దళిత బంధు ఆగిపోవడానికి ప్రధాన కారణం కౌశిక్ రెడ్డి అని మరోసారి తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఒక్క డబుల్ బెడ్ రూం ఇవ్వనందుకు, దళిత బంధు ఇవ్వనందుకు, కొత్త రేషన్ కార్డులు ఇవ్వనందుకు, దళితులకు మూడెకరాల భూమి ఇవ్వనందుకు, నిరుద్యోగులకు ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వనందుకు గ్రామాల్లో తిరుగనియ్యవద్దని అన్నారు. ప్రజల విశ్వాసాన్ని కోల్పోయి అధికారం పోయి, పార్లమెంటు ఎన్నికల్లో గుండు సున్నా వచ్చినా తీరు మారడం లేదని అన్నారు. మరొక్కసారి కాంగ్రెస్ పార్టీ నాయకులపై,కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు

# నరేంద్ర మోడీ నాయకత్వంలోనే దేశం అభివృద్ధి





**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి నవంబరు 23:** మోడీ నాయకత్వంలో నే దేశం అభివృద్ధి చెందుతుందని మల్లాపూర్ మండల బీజేపీ అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ అన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఫలితాల్లో బీజేపీ కూటమి ఘన విజయం సాధించిన నేపథ్యంలో మండల కేంద్రంలో బాణాసంచా పేల్చి మిఠాయిలు పంచి విజయోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మోదీ నాయకత్వం దేశానికి అవసరం అని మహా రాష్ట్ర ప్రజలు మరోసారి ఋజువు చేశారని రానున్న రోజుల్లో మరిన్ని విజయాలను బీజేపీ పార్టీ సొంతం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి ఎర్ర లక్ష్మి బిజెపి ప్రధాన కార్యదర్శి గడ్డం నర్సిరెడ్డి మండల ఉపాధ్యక్షులు లవంగ శివ మహిళా మోర్చా అధ్యక్షురాలు శాంతక్క బిజెపి పట్టణ అధ్యక్షులు ముస్కెరి రాజ్ కుమార్ బూత్ అధ్యక్షులు ఇల్లెందుల మనోజ్ కుమార్, మొరపు జలపతి ఎర్ర రాజు,బండి స్వామి మహేష్ వెంకటేష్ గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఆసిఫాబాద్ లో చెస్ పోటీలు




**షణ్ముఖ వెలుగు క్యాతనపల్లి మున్సిపాలిటీ ప్రతినిధి నవంబరు 23:** కొమురం భీం జిల్లా ఆసిఫాబాద్ లోని ప్రభుత్వ మోడల్ స్పోర్ట్స్ స్కూల్ బాలికల పాఠశాలలో అయిదు వేల రూపాయల నగదు పారితోషికం తో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఓపెన్ టూ ఆల్ చదరంగం పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ చదరంగం పోటీలు, తెలంగాణ చెస్ అసోసియేషన్ మంచిర్యాల జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా చెస్ అసోసియేషన్ నిర్వహిస్తున్నారు. ఈ పోటీలు స్విస్ లీగ్ పద్ధతి లో కేటగిరి వైస్ అండర్ 9 , అండర్ 13, అండర్ 14, అండర్ 15 విభాగాల నుండి టాప్ 20 ప్రైజెస్,గెలుపొందిన చెస్ క్రీడాకారులకు ప్రథమ ద్వితీయ బహుమతులు అందజేస్తారు .ఈ టోర్నమెంట్ లో పాల్గొనే చెస్ క్రీడాకారులకు ఉచిత భోజన సదుపాయం కల్పించారు చెస్ సెట్స్ ఎవరు కూడా తీసుకోని రాకూడదు, అందరికి చెస్ బోర్డ్ లు ఏర్పాటు చేయడం జరుగుతుంది. పూర్తి వివరాలకు ఆసిఫాబాద్ జిల్లా చెస్ ప్రధాన కార్యదర్శి, చీఫ్ ఆర్బిటర్ అంబాల కల్పనా,ఎం.శృతి మహ్మద్ సిరాజ్ ఉర్ రహమాన్ (తెలంగాణ రాష్ట్ర చెస్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఈగ కనకయ్య (ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా చదరంగం అభివృద్ధి కమిటీ చైర్మన్ ) లను సంప్రదించాలని కోరారు

## నిజాయితి చాటుకున్న 108 సిబ్బంది



**షణ్ముఖ వెలుగు పెబ్బేరు ప్రతినిధి నవంబరు 23:** బాధితుడి వద్ద ఉన్న నగదును కంపెనీ సభ్యులకు అందజేసిన 108 సిబ్బందిని నిజాయితీని పలువురు అభినందించారు. వివరాల్లోకి వెళ్తే అనంతపురం జిల్లా మదనపల్లి నుంచి డిసిఎం డ్రైవర్ ఇంతీయాజ్ శుక్రవారం టమాట లోడు హైదరాబాద్ కు తీసుకువెళ్ళాడు. తిరిగి వస్తున్న క్రమంలో పెబ్బేరు 44 వ జాతీయ రహదారి బాలాజీ దాబా దగ్గర ముందుగా వెళుతున్న టిప్పర్ ను డిసిఎం ఢీ కొట్టిన సంఘటన శుక్రవారం రాత్రి 10 30 నిముషాలకు చోటు చేసుకుంది.ఈ ఘటనలో డిసిఎం ముందు భాగం నుజ్జు నుజ్జు కావడంతో డ్రైవర్ స్టీరింగ్ మధ్యలో ఇరుక్కుపోయాడు. 108 సిబ్బంది ఖాజా, మహమ్మద్ లు దాదాపుగా 20 నిమిషాల పాటు తీవ్రంగా శ్రమించి డ్రైవర్ ను ప్రమాదం నుండి బయటకు తీశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. డ్రైవర్ తో ఉన్న 3 లక్షల రూపాయలు కంపెనీకి చెందిన నారాయణ స్వామికి అందజేశారు. 108 సిబ్బంది మానవత్వంతో డిసిఎం డ్రైవర్ ను ప్రాణాపాయం నుంచి కాపాడడం తో పాటు నగదును అందజేసి తమ నిజాయితీ నిరూపించారు. దీంతో పలువురు 108 సిబ్బంది ఖాజా మహమ్మద్ లను అభినందించి ప్రశంసించారు.

## మేడిపల్లి-పర్వతాపూర్

# రోడ్డు సమస్యకు శాశ్వత పరిష్కారం





– రోడ్డు పనులు ప్రారంభించిన కార్పొరేటర్ లు సుభాష్ నాయక్ బండారి మంజుల రవీందర్

**షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి నవంబరు 23 :** పీర్జాది గూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి – పర్వతా పూర్ ప్రధాన రహదారి వరద నీటి కారణంగా గుంతలు పడి గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్న నేపథ్యంలో శాశ్వత పరిష్కారం కోసం 2 వ డివిజన్ కార్పొరేటర్ సుభాష్ నాయక్,15 వ డివిజన్ కార్పొరేటర్ బండారి మంజుల రవీందర్ చేస్తున్న కృషి నేడు ఫలించింది. సమగ్ర కుటుంబ సర్వే కారణంగా పనుల్లో జాప్యం జరిగినా ఎట్టకేలకు శనివారం గ్రీన్ ల్యాండ్ కాలనీ కమాన్ నుండి పంచవటి కాలనీ రోడ్ నెంబర్ 2 వరకు రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా కార్పొరేటర్ సుభాష్ నాయక్ మాట్లాడుతూ మేయర్ అమర్ సింగ్, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ సహకారంతో రెండో డివిజన్ ఆదర్శవంతంగా అభివృద్ధి చేస్తున్నామని డివిజన్ అభివృద్ధి,ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా కృషి చేస్తున్నామని, కొందరు అత్యుత్సాహంతో అసత్యాలు ప్రచారం చేస్తున్నారని వారికి ఈ రోడ్డు పనులు చెంప పెట్టు లా బుద్ధి చెప్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండారి రవీందర్, జయేందర్,బలరాం వీజీ కాలనీ అధ్యక్షులు ఆర్ పాపయ్య సుకురు,సౌత్ పంచవటి కాలనీ అధ్యక్షులు నరసింహారావు నాగేశ్వరరావు,పంచవటి కాలనీ మాజీ అధ్యక్షులు వరికుల శ్రీనివాస్, వివిధ కాలనీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 11 నెలల కాలంలో 12 పథకాలను

# అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కింది

పదేళ్లలో దొరల పాలన ఉంటే ప్రస్తుతం ప్రజా పాలన నడుస్తుంది

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్



**షణ్ముఖ వెలుగు పెబ్బేరు ప్రతినిధి నవంబరు 23:** 11 నెలల కాలంలో 12 పథకాలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని, దీనిపై ప్రతిపక్షాలు చేస్తున్న అసత్య ప్రచారాన్ని నమ్మవద్దని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ అన్నారు. శనివారం పెబ్బేరు లో నిర్వహించిన పత్రికా విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వచ్చే డిసెంబర్ 7 నాటికి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కానుందని, జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాల్లో ప్రజలు వార్షికోత్సవ సంబరాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఆ రోజున ర్యాలీలు తదితర కార్యక్రమాలు నిర్వహించి సంబరాలు జరుపుకోవాలని చెప్పారు. 11 నెలల్లో ప్రభుత్వం రైతులకు ఏమి చేసిందని ప్రశ్నించే ప్రతిపక్షాలు.. అధికారంలో 10 సంవత్సరాలు ఉన్న మీరు ఏం చేశారని అన్నారు. గడిచిన పదేళ్లలో దొరల పాలన ఉంటే.. ప్రస్తుతం ప్రజా పాలన నడుస్తోందని అన్నారు. వనపర్తి జిల్లాలో ఈ మొత్తం 155 మంది రైతుల ఖాతాల్లో రూ.500 చొప్పున రూ.48.7 లక్షల ను ప్రభుత్వం వడ్ల కు బోనస్ వేసి మాట నిలబెట్టుకుంది అని అన్నారు . ప్రస్తుత సీజన్ లో వడ్ల కొనుగోలు కోసం జిల్లాలో సన్నాలకు 206, దొడ్డ రకానికి 107 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. 11921 క్వింటాళ్ల సన్నాలు, 11164 క్వింటాళ్ల హంస వడ్లను కొనగా.. మొత్తం 1377 మంది రైతుల ఖాతాల్లో ప్రభుత్వం రూ.18.35 కోట్లను జమ చేసిందని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు అర్హులైన రైతులెవరికీ రైతు బీమా ఇవ్వలేదని ప్రతిపక్షాలు గగ్గోలు పెడుతున్నాయని, జిల్లాలో ఇప్పటి వరకు 354 మందికి రైతు బీమా వచ్చిందని ఆయన సమాధానం ఇచ్చారు. రైతు బంధు విషయంలోనూ ప్రభుత్వం ఆచీ తూచీ అడుగులు వేస్తుందన్నారు. ఇక గత ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇచ్చిన పాపాన పోలేదని, కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక న్యాయం, ప్రజా శ్రేయస్సు కోసం సమగ్ర కుటుంబ సర్వే అనంతరం రేషన్, ఆరోగ్యశ్రీ, తదితర పథకాలన్నీ వర్తించేలా డిజిటల్ కార్డు ఇవ్వనుందని చెప్పారు. సర్వే అనంతరం అందరికీ ఆ కార్డులు వస్తాయని అన్నారు. ఈ సమావేశ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పెబ్బేరు పట్టణ అధ్యక్షుడు వెంకట్రాములు నాయకులు సహదేవుడు మణ్యం కృపాకర్ రెడ్డి రాజశేఖర్ గౌడ్, రణధీర్ రెడ్డి, చంద్రశేఖర్ అనిల్ అంజి విజయ వర్ధన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో తెలంగాణలో ప్రజా తిరుగుబాటు రాబోతోంది





తెలంగాణలో ప్రజా తిరుగుబాటు రాబోతోందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై బీజేపీ యుద్ధం ప్రకటించబోతోందన్నారు. మహారాష్ట్రలో ఎన్ని అబద్దాలు ప్రచారం చేసినా కాంగ్రెస్ కూటమిని నమ్మలేదన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అభివృద్ధి మంత్రమే పనిచేసిందని, గతంలో కంటే ఎక్కువ మెజారిటీ సీట్లు బీజేపీ కూటమికి కట్టబెట్టడమే ఇందుకు నిదర్శనమన్నారు. కాంగ్రెస్ ఐరన్ లెగ్ పార్టీ అని, ఆ పార్టీతో జతకట్టిన పార్టీలన్నీ మునిగిపోతున్నాయన్నారు. కాంగ్రెస్ కూటమి ముక్కలు కావడం ఖాయమన్నారు. తెలంగాణలోనూ కాంగ్రెస్ పార్టీలో లుకలుకలు మొదలుకాబోతున్నాయని జోస్యం చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టే అవకాశం, అవసరం బీజేపీకి లేదని చెప్పిన బండి సంజయ్.... కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆ పార్టీ ఎమ్మెల్యేలు కూల్చుకుంటారని చెప్పారు. మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల నేపథ్యంలో కరీంనగర్ లోని మహాశక్తి ఆలయ ఆవరణలో బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ హాట్ కామెంట్స్ చేశారు... ఏమన్నారంటే...

మహారాష్ట్ర ఎన్నికల్లో బీజేపీ కూటమి విజయ దుందుభి మోగించింది. తెలంగాణలోని సర్వే సంస్థ "పీపుల్స్ పల్స్" చెప్పినట్లుగా ఎన్డీఏ కూటమికి అద్భుతమైన మెజారిటీ లభించింది. మ్యాజిక్ ఫిగర్ దాటి 220పైగా సీట్లలో ఎన్డీఏ కూటమి విజయం సాధించబోతోంది. బీజేపీ గతంలో 105 స్థానాలు గెలిస్తే...ఈసారి 120 దాటబోతున్నయ్. కాంగ్రెస్ పార్టీకి గతం కంటే తక్కువ సీట్లు వచ్చినాయి. కాంగ్రెస్ కూటమి అడ్రస్ గల్లంతైంది. ఎన్ని అబద్దపు ప్రచారాలు చేసినా జనం నమ్మలేదు. నరేంద్రమోదీ అభివృద్ధి మంత్రం పనిచేసింది. ఒకసారి అధికారంలోకి వచ్చాక రెండోసారి మళ్లీ రావాలంటే మెజారిటీ తగ్గడం చూశాం. కానీ మహారాష్ట్రలో గతం కంటే ఎక్కువ మెజారిటీ సీట్లు ఎన్డీఏ కూటమికి వచ్చాయి. కాంగ్రెస్ పార్టీ ఓట్లను చీల్చేందుకు ఎన్ని కుట్రలు చేసినా జనం నమ్మలేదు. మహారాష్ట్ర ప్రజలు ఐక్యత ప్రదర్శించారు. హిందుత్వం వైపు నిలబడ్డారు.

తెలంగాణ నుండి కాంగ్రెస్ పార్టీ డబ్బు సంచులు తీసుకెళ్లి మహారాష్ట్ర ఎన్నికల్లో ఖర్చు చేశారు. అబద్దాలు, డబ్బుతో గెలవాలని చూశారు. కానీ అవేమీ పని చేయలేదు. ఒక్క మాటలో చెప్పాలంటే ఇచ్చిన హామీలను అమలు చేయకుండా తెలంగాణ, కర్నాటక ప్రభుత్వాల వైఫల్యాలే మహారాష్ట్రలో కాంగ్రెస్ కూటమి ఓటమికి ప్రధాన కారణం. ఆయా రాష్ట్రాల్లో ఒక్క హామీని అమలు చేయకుండానే....అన్నీ చేసినట్లుగా కోట్లాది రూపాయల యాడ్స్ ఇచ్చి అబద్దపు ప్రచారం చేయాలని చూసినా జనం నమ్మలేదు. తెలంగాణ కాంగ్రెస్ నేతలు మహారాష్ట్రలో తిష్టవేసి పోలింగ్ బూత్ ల వారీగా ప్రచారం చేసినా పట్టించుకోలేదు. వాస్తవాలు గ్రహించి కాంగ్రెస్ కూటమిని చావు దెబ్బ కొట్టారు. మహారాష్ట్ర ప్రజలకు హ్యాట్సాఫ్..సీఎం రేవంత్ ప్రచారం చేసిన స్థానాల్లో కాంగ్రెస్ ఓడిపోయింది. కాంగ్రెస్ ఐరన్ లెగ్ పార్టీ. ఆ పార్టీతో జతకట్టిన పార్టీలన్నీ నిండా మునిగిపోతున్నయ్. కాంగ్రెస్ కూటమి చీలడం ఖాయం. కూలిపోవడం తథ్యం. ఎందుకంటే ఐరన్ లెగ్ పార్టీతో ఎవరూ ఉండే అవకాశం లేదు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా మహారాష్ట్రలో పట్టిన గతే పడుతుంది. ఎందుకంటే ఒక్క హామీలను అమలు చేయలేదు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలను ఎప్పుడు అమలు చేస్తారో ప్రజలకు సమాధానం చెప్పాలే. మహిళలకు తులం బంగారం, స్కూటీ, నెలనెలా రూ.2500 లు ఎప్పుడు ఇస్తారో సమాధానం చెప్పాలి. రైతులకు ఇచ్చిన హామీలను ఎప్పుడు అమలు చేస్తారో చెప్పాలే. లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తిరుగుబాటు చేయడం తథ్యం. ఓటు అనే ఆయుధంతో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పడం ఖాయం.. తెలంగాణ ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయడానికి పైసల్లేవని చెబుతున్న కాంగ్రెస్ పార్టీ ఇక్కడ సొమ్మును తీసుకుపోయి మహారాష్ట్రలో ఖర్చు చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వంపై యుద్ధం ప్రకటించబోతున్నాం. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజా తిరుగుబాటు రాబోతోంది. హామీలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రజలు ఇప్పటికే ఎమ్మెల్యేలను నిలదీస్తున్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రస్తుతం గ్రామాల్లో తిరగలేని పరిస్థితి ఏర్పడింది. ఒక్క పని కావడం లేదని ఎమ్మెల్యేలు కూడా అసంతృప్తి తో ఉన్నారు. అందుకే ఆ పార్టీలో లుకలుకలు రాబోతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మేం కూల్చబోం మాకు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఆ అవకాశం కూడా ఇవ్వరు. ఆ అవసరం కూడా మాకు లేదు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలే వాళ్ల ప్రభుత్వాన్ని కూల్చేస్తారు. కుల గణన పెద్ద బోగస్ కుల గణన ఫారాలపై పెన్సిల్ తో రాస్తున్నారు. పెన్ను తో సంతకం తీసుకుంటున్నారు. ఎందుకంటే పెన్సిల్ తో రాస్తే... తరువాత కాంగ్రెస్ పార్టీ తనకు అనుగుణంగా మార్పు చేసుకోవాలనుకుంటోంది. అందుకే ప్రజలు సహకరించడం లేదు. చాలాచోట్ల నిలదీస్తున్నారు. నేను అడుగుతున్నా కేసీఆర్ సర్కార్ సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించింది కదా. ఆ రిపోర్ట్ బయట పెట్టాలి. ఆ రిపోర్ట్ లేకపోతే.. దానికైన సొమ్మంతా కేసీఆర్ నుండి రికవరీ చేయాలి. ఈవీఎంలపై ఆరోపణలు చేయడం సిగ్గు చేటు. ఈవీఎంలు మా చేతుల్లో ఉంటే జార?ండ్ లో బీజేపీ గెలిచేది కదా... గతంలో తెలంగాణ, కర్నాటక, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఎట్లా గెలిచింది? ఇలాంటి ఆరోపణలను జనం నమ్మరు. వాటిని పట్టించుకోవాల్సిన అవసరం కూడా లేదు

## ఎమ్మెల్యే గా గెలుపొందిన అస్లాం షేక్ కు శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే జిఎంఆర్



**షణ్ముఖ వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబరు 23:** మహారాష్ట్ర ఎన్నికల్లో భాగంగా దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించిన మలాడ్ వెస్ట్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా పోటీ చేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అస్లాం షేక్ గెలుపొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేగా గెలుపొందిన అస్లాం షేక్ కు ఎమ్మెల్యే జి మధుసూధన్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు

## మహారాష్ట్ర లో బిజెపి గెలుపు పై కోరుట్ల బిజెపి శ్రేణుల సంబరాలు



**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి నవంబరు 23:** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గ కేంద్రంలోని బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించిన సందర్భంగా కోరుట్ల బీజేపీ నాయకులు బాణసంచా కాల్చి మిఠాయిలు పంచి సంబురాలు చేసుకున్నారు బిజెపి నీ అఖండ మెజారిటీతో గెలిపించిన మహారాష్ట్ర ప్రజలకు పాదాభివందనాలు తెలిపిన బిజెపి కోరుట్ల పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్ ఇట్టి కార్యక్రమంలో కౌన్సిలర్ పెండెం గణేష్ సీనియర్ నాయకులు ఇందూరు తిరుమల వాసు సురపక రమేష్ గుంటుక ప్రసాద్ బిజెపి పట్టణ మాజీ అధ్యక్షుడు చిరుమల్ల ధనుంజయ్ సుధవేని మహేష్ బిజెవైఎం నాయకులు సాడిగే మహేష్ పట్టణ అధ్యక్షుడు కలాల సాయి చంద్ బిజెపి వివిధ శాఖల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## రోడ్డుకు ఇరువైపుల పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించిన గ్రామపంచాయతీ అధికారులు



**షణ్ముఖ వెలుగు క్యాతనపల్లి మున్సిపాలిటీ ప్రతినిధి నవంబరు 23:** మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం పల్లంగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని ఐదవ వార్డు నుండి తంగళ్ళపల్లి వరకు రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు పెరిగి రాకపోకలకు ఇబ్బందిగా ఉండడంతో తొలగించాలని గ్రామ ప్రజలు వినతి పత్రం ఇవ్వడంతో గ్రామపంచాయతీ అధికారులు ట్రాక్టర్ తో పిచ్చి మొక్కలను రోడ్డుకు ఇరువైపులా తొలగించి క్లియర్ చేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ అధికారులకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ అధ్యక్షులు అల్లంల స్వామి పంచాయతీ సెక్రెటరీ ఉదయ్ సోషల్ మీడియా అధ్యక్షులు గాండ్ల సునీల్ యూత్ ప్రెసిడెంట్ భూమినేని కమలాకర్ ఎంపీటీసీ నవనందుల చంద్రమౌళి సురేందర్ తాండూరి మహేందర్ లు గ్రామ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రిక్ బైక్ లో మంటలు మూడు ద్విచక్ర వాహనాలు దగ్ధం



**షణ్ముఖ వెలుగు క్యాతనపల్లి మున్సిపాలిటీ ప్రతినిధి నవంబరు 23:** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని చింతపండు వాడలో సిద్ధి వినాయక కిరాణం పక్కన అప్పని నాగరాజు ఇంటి పార్కింగ్ లో రాత్రి ఒంటి గంట ప్రాంతంలో ఎలక్ట్రిక్ బైక్ లో మంటల్లో కాలిపోవడంతో పక్కనే ఉన్న రెండు ద్విచక్ర వాహనాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ సంఘటనలో దాదాపు రెండు లక్షల రూపాయలు నష్టం జరిగిందని బాధితుడు వాపోయారు

## మహారాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అధికార మహాయుతి కూటమి ఘనవిజయం సాధించింది. మహారాష్ట్ర అసెంబ్లీలో 288 స్థానాలు ఉండగా... మ్యాజిక్ ఫిగర్ 145. మ్యాజిక్ ఫిగర్ ను ఎప్పుడో దాటేసిన మహాయుతి కూటమి (బీజేపీ–శివసేన షిండే వర్గం, ఎన్సీపీ అజిత్ పవార్ వర్గం) 233 స్థానాల్లో విజయం ఖాయం చేసుకుంది. విపక్ష మహా వికాస్ అఘాడీ కూటమి 50 స్థానాల్లో ముందంజ వేసింది. ఈ నేపథ్యంలో, మహాయుతి కూటమి విజయంపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. అభివృద్ధి, సుపరిపాలన గెలిచాయని పేర్కొన్నారు. మహారాష్ట్ర ప్రజలు చారిత్రాత్మక విజయం అందించారని హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు మహారాష్ట్ర ఓటర్లు, మహిళలు, యువతకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని వెల్లడించారు.

ఐక్యంగా ఉండడం వల్ల మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించగలమని అభిప్రాయపడ్డారు. మహారాష్ట్ర అభ్యున్నతికి మహాయుతి కూటమి కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ఇక, ఝార?ండ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపైనా ప్రధాని స్పందించారు. ఝార?ండ్ లో అధికార జేఎంఎం కూటమి విజయం సాధించినందుకు అభినందనలు అంటూ ట్వీట్ చేశారు. అయితే, విపక్షంగా ప్రజల సమస్యలను లేవనెత్తడంలో, రాష్ట్రం కోసం పనిచేయడంలో ఎల్లప్పుడూ ముందుంటామని తెలిపారు. ఈ మేరకు ప్రధాని మోదీ తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టారు. కాగా మహారాష్ట్రలోని 288 అసెంబ్లీ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో అధికార కూటమి 220కి పైగా స్థానాల్లో విజయం సాధించింది. ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ కేవలం 50 స్థానాలకు పరిమితమైంది. ఇతరులు ఐదు స్థానాల్లో గెలిచారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com